క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

పెనుగొండ: ఆచంట నియోజకవర్గం ఆచంట మండల వైఎస్సార్ సీపీ మండల కమిటీని కేంద్ర కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో ప్రకటించింది. మండల ఉపాధ్యక్షుడిగా ముత్యాల జగ్గారావు, బొరుసు రాంబాబులు, జనరల్ సెక్రటరీలుగా మట్టా శ్రీమన్నారయణ, అడ్డాల పెద్దిరాజు, నెక్కంటి రామలింగేశ్వర రావు, కొప్పాడి సత్యనారాయణలు, కోశాధికారిగా వేమన గాంధీ, కార్యదర్శులుగా పెదపూడి చంటి బాబు, కడలి జగదీష్, పెచ్చెట్టి సత్యనారాయణ, సీహెచ్ ఆనంద్, జవ్వాది పరమేష్ లను, కార్యవర్గ సభ్యులుగా బొంతు శ్రీను, కొక్కిర రాంబాబు, బొక్క శ్రీనివాసు, నక్కా మహేష్, షేక్ మీరా సాహెబ్, కుడిపూడి రామకృష్ణ, పోలిశెట్టి వనమరాజు, గంటి వీరయ్య, మైగాపుల చంద్రరావు, బొక్కా రామకృష్ణ, పంజా సత్యనారాయణ, ఎర్ర గొప్పుల లక్ష్మణ్‌రావు, జల్లి అంద్రియ, వాసంశెట్టి రాంపండు, నిమ్మకాయల గంగరాజు, దిగమర్తి కృష్ణమోహన్, బొమ్మిడి నాగబాబు తదితరులను నియమించారు.

పెనుగొండ మండల కమిటీ నియామక

పెనుగొండ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా బాలం సత్తిరాజు, పులిదిండి వెంకటేశ్వరరావులను, సాధారణ కార్యదర్శులుగా శీలం రాజా సుబ్రహ్మణ్యం, కేశరపల్లి రమేష్, చిటికెన వెంకట నాగేశ్వరరావులను, కోశాధికారిగా కండేల్లి బలరామ్, కార్యదర్శులుగా బొబ్బిలి నాగ అయ్యన్న, మానే శ్రీనివాస్, కుడిపూడి శ్రీను, పటాన్ సబీనా, మాకినీడి కొండలక్ష్మీలను, కార్యవర్గ సభ్యులుగా ఆచంట సరోజనీ, దంపనబోయిన మంగ, గుబ్బల సూర్య చంద్రరావు, లంకే రత్నకుమార్, రొక్కాల సామ్యేలురాజు, పూర్ణిళ్ల వీరబాబు, కట్టా లక్ష్మీ, మొగమట్ల రామకృష్ణారావు, తోరం సాయి, మల్లుల పెద్దిరాజు, యల్లమిల్లి ప్రసాద్, మానికి రెడ్డి సంతోష్, మానేపల్లి పురుషోత్తం, కోన మావుళ్లు, వట్టికూటి నరేంద్ర తదితరులను నియమించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యలమంచిలి: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు, ఆకులు తొలగిస్తున్న కారణంగా పాలకొల్లు టిడ్కో 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పెదగరువు, సుబ్బారాయుడు హేచరీస్, దిగమర్రు బైపాస్ రోడ్డు, విజయలక్ష్మి రైస్ మిల్ ఏరియా, పూలపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని రైల్వే గేట్ ఏరియా, హౌసింగ్ బోర్డ్ ఏరియా, ఎల్ఆర్ పేట, పందిగుంట ఏరియాల్లో పోడూరు సబ్‌స్టేషన్ పరిధిలోని కవిటం, వేడంగి, మట్టపర్రు, అన్నపూర్ణపేట, జగన్నాథపురం, పండిత విల్లూరు, తూర్పుపాలెం గ్రామాలలోను, యలమంచిలి మండల పరిధిలోని మేడపాడు, అడవిపాలెం ఇండస్ట్రియల్, ఫిష్ ట్యాంక్ సర్వీసులకు విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. ఈ అంతరాయానికి ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా మర్లమ్మ జాతర

నరసాపురం రూరల్: మండలంలోని గాదివారి తోట, అరవ ఆకనవారిమెరక, యడ్లపల్లివారి తోట మూడు గ్రామాలకు చెందిన మర్లమ్మ వారి జాతర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి జాతరను పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు, ఆయా గ్రామాలకు చెందిన ఆడపడచులు అమ్మవారికి మొక్కులు, నైవేద్యాలను సమర్పించుకున్నారు. జాతరను పురస్కరించుకుని గరగలతో ఆసాదులు గ్రామాల్లోని ఇంటింటికీ తిరిగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

నిత్యావసరాల పంపిణీ



పాలకొల్లులో పేద కుటుంబానికి నిత్యావసరాలను అందిస్తున్న కర్రా జయసరిత

యలమంచిలి: పాలకొల్లు రామయ్యహాల్‌లో నివాసం ఉంటున్న చిలకపాటి సావిత్రిది నిరుపేద కుటుంబం. ఆమె జీవనానికి కష్టమవుతుందని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా జయసరిత సాయానికి ముందుకు వచ్చారు. జయసరిత గురువారం సావిత్రి ఇంటికి పార్టీ నాయకులతో కలసి వెళ్లి ఆమెకు బియ్యం బస్తా, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు, వీరా మల్లికార్జునుడు, గంగిరెడ్ల ప్రసాద్, కుమారి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

పొట్నూరి ఫౌండేషన్ ప్రారంభం

యలమంచిలి: స్థానిక బీఆర్ఎంవీ ఉన్నత పాఠశాలలో గురువారం పొట్నూరి అప్పన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొట్నూరి ఫౌండేషన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు భవాని తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతో సమస్యల పరిష్కారం



నరసాపురం: పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



పెనుగొండ: ఆచంటలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

నరసాపురం: కార్మికులు ఐక్య పోరాటాలతో సమస్యలను పరిష్కరించుకోవచ్చని పలువురు నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో జెండాలను ఆవిష్కరించారు. అంబేడ్కర్ సెంటర్‌లో సభలు జరిపారు. బస్టాండ్‌లో కార్మికసంఘాలు ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్మికసంఘాల నాయకులు నెక్కంటి సుబ్బారావు, కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, బూడిద జోగేశ్వరరావు, పొగాకు పూర్ణ, తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు నారాయణరావు,ఆ రేటి మృత్యుంజయ, నాయకత్వం వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కుతుందని ఆరోపించారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ స్థూపాల వద్ద ఎర్ర జెండాల తోరణాలతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. కమ్యూనిస్టు నాయకులు జెండా ఆవిష్కరణలు చేశారు. మండలంలోని ఎల్బీచర్ల, లక్ష్మణేశ్వరం, సారవ, సరిపల్లి తదితర గ్రామాల్లో జరిగిన మేడే వేడుకల్లో సీపీఐ మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతికుమార్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు సాధించింది కమ్యూనిస్టులేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దిడ్ల శేఖర్, యనమదుర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆచంటలో..

పెనుగొండ: ప్రైవేటీకరణ, ప్రపంచీకరణల పేరుతో ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, కార్మికులు అంతా సంఘటితమై హక్కులను కాపాడుకోవాలని కౌలు రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించి, ర్యాలీ చేశారు. కార్మికులు సంఘటితంగా హక్కులు సాధించుకోవడానికి పోరాటాలే శరణ్యమన్నారు. మండలంలో 18 ప్రాంతాల్లో సీపీఎం జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వైట్ల ఉషారాణి, నాయకులు బండి రంగారావు, కేతా వెంకటేశ్వరరావు, పారువల్లి ఏసురత్నం, ఆకుమర్తి భాగ్యవతి, నక్క వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో

మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడతామని సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి కానూరి తులసి అన్నారు. మేడే సందర్భంగా పెనుగొండలో గురువారం పెనుగొండ పార్కు నుంచి కామ్రేడ్ వీరన్న స్థూపం వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, మండల సీపీఎం కార్యదర్శి షేక్ పాదుషా పాల్గొన్నారు.

సిద్ధాంతంలో

కార్మికులకు పెనుముప్పుగా తయారైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయడానికి జరిగే దేశవ్యాపిత జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు కప్పల రత్నరాజు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిద్ధాంతం గాంధీ బొమ్మల సెంటర్ నుంచి బస్టాండ్, గ్రామ పంచాయతీల మీదుగా ర్యాలీ నిర్వహించి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు, పులిదిండి రామారావు, కార్మిక ఉద్యమ మద్దతుదారులు నక్కా సత్యనారాయణ, దార్లంక మారుతి, బులవు కేదారి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: కార్మిక దినోత్సవం (మే డేను) పురస్కరించుకుని కార్మిక లోకం కదం తొక్కింది. మండలంలోని చించినాడ, యలమంచిలి, ఏనుగువానిలంక, కలగంపూడి, బాడవ, మేడపాడు, కట్టుపాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల, చింతదిబ్బ, కాంబొట్లపాలెం, గుంపర్రు తదితర గ్రామాలలోని కార్మిక, కర్షకులు, ఉద్యోగులు ఆయా గ్రామాలలో ఎర్రజెండాలతో ఉత్సాహంగా ప్రదర్శనలు బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో సీపీఎం సీనియర్ నేత కేత సూర్యారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, సీపీఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సీఐటీయూ నేత దేవ సుధాకర్, కె.శ్రీవర్ధిని, యూటీఎఫ్ నాయకులు పోలిశెట్టి క్రాంతి కుమార్, ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: శ్రమజీవులు ఐక్యతను సాటి చెప్పే నేటి మేడే కార్మికులంతా హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరే రామ్ అన్నారు. గురువారం మే డేని పురస్కరించుకుని మండలంలోని అన్ని వర్గాలకు చెందిన కార్మికులంతా స్టేట్ హైవే రోడ్డుపై అత్తిలి రోడ్డులోని పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కొందరు మార్టేరు రోడ్లోని సివిల్ సప్లయిస్ గోడౌన్ నుంచి కొందరు కార్మికులు ర్యాలీగా బయలుదేరి బ్రాహ్మణ చెరువు సెంటర్‌లోని సీపీఎం కార్మిక స్థూపం వద్ద ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హరే రామ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల కార్మికులకు, రైతులకు తీరని అన్యాయం చేస్తుందని ఈ నెల 20న సమ్మె ద్వారా ఐక్యతను చాటి చెప్పాలన్నారు. అనంతరం ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల్లో మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి న కార్మిక కుటుంబాలకు చెందిన విద్యార్థులు కండెల్లి జోష్న, సాగిరాజు బవ్యశ్రీలను సత్కరించి నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకుడు కోసం పూడి సుబ్బరాజు, వివిధ కార్మిక సంఘాల చెందిన నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి



యలమంచిలి: చించినాడలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కార్మికులు

యలమంచిలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ రద్దు చేసి, కార్మిక చట్టాలను అమలు చేయాలని మేడే సందేశంగా సీఐటీయూ నాయకులు జవ్వాది శ్రీనివాసరావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా పాలకొల్లులోని సీపీఎం కార్యాలయం వద్ద పార్టీ జెండాను యర్రా కృష్ణారావు, సీఐటీయూ జెండాను గుబ్బల సత్యనారాయణ, వీవర్స్ కాలనీలో సీపీఎం జెండాను అరటకట్ల నారాయణమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులకు కేంద్ర ప్రభుత్వం మంగళం పాడేందుకు కోడ్‌లు తెస్తుందన్నారు. ఈ కోడ్‌లను కార్మికులు, కర్షకులు, ఐక్యంగా తిప్పుకొట్టాలన్నారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం సంఘ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మలు సెంటర్ వరకు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. గాంధీ బొమ్మలు సెంటర్ వద్ద చల్లా సోమేశ్వరరావు సీపీఎం జెండా ఆవిష్కరణ చేయగా, తాళాబత్తుల గంగరాజు సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్యాస్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీహెచ్ లక్ష్మీ, నాగలక్ష్మీ, వెంకటలక్ష్మి, సబ్బు అంజలి, వేగి రత్తయ్య, రెడ్డి అప్పారావు, పి.నాగరాజు, సూర్యారావు, వీరవల్లి సత్యనారాయణ, మల్లుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: సరిపల్లిలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



పెనుగొండ: మేడే వేడుకలు నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు



పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



పెనుమంట్ర: బ్రాహ్మణ చెరువు సెంటర్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా రామానుజాచార్యుల రథోత్సవం



రథంపై ఊరేగుతున్న స్వామివారు

నరసాపురం: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ ఆదికేశవ ఎంబేరుమానార్‌స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కొన్ని రోజులుగా జరుగుతున్న శ్రీ రామానుజాచార్యులు తిరునక్షత్ర ఉత్సవాల్లో గురువారం రామానుజాచార్యుల వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ సమీపంలోని పురవీధుల్లో రథాన్ని ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివార్లకు చేసిన అలంకరణ ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన అర్చకుడు పెద్దింటి మోహనాచార్యులు, ఆలయ కార్యానిర్వహణాధికారి ఆర్‌వీఎస్ఎస్ రామచంద్రకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వైభవంగా రామేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ



వెలగలేరులో పునఃప్రతిష్ఠించిన శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి

పెనుమంట్ర: మండలంలోని మండలం వెలగలేరులో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి సమేత రామేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఉదయం వైభవంగా నిర్వహించారు. ఏప్రిల్ 27 నుంచి నాలుగు రోజుల పాటు యాగశాలలో మూలమంత్ర హోమాలతో పునఃప్రతిష్ఠ ప్రారంభించి పలు వైదిక కార్యక్రమాలు నిర్వహిచారు. గురువారం ఉదయం గ్రామానికి చెందిన తాడి ఫణి కుమార్ రెడ్డి–లక్ష్మీ తులసి దేవి దంపతులు శ్రీ పార్వతీ సమేత రామేశ్వర స్వామి లింగాన్ని ప్రతిష్ఠించగా ఉప ఆలయాల్లోని సూర్య పంచాయతీ న, సువర్చల సమేత ఆంజనేయస్వామి, విగ్రహాల ప్రతిష్ఠలతో పాటు యంత్ర శిఖర ధ్వజ గణపతి మేధా దక్షిణామూర్తి సుబ్రహ్మణ్య చండేశ్వర ద్వారపాలక నందీశ్వర బలిపీఠం రాజ గోపుర శిఖర సమస్త పునప్రతిష్ఠలను గ్రామానికి చెందిన పలువురు దంపతులతో పెడపర్తికి చెందిన శైవాగమ పండితులు యలమంచిలి కృష్ణమూర్తి శివశార్య, ప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. పండిత సత్కారం అనంతరం పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలో దాతల సహకారంతో అఖండ అన్నసమారాధన చేశారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుడాల గోపి సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న కోరాడ శ్రీనివాసరావు

యలమంచిలి: వైఎస్సార్ సీపీలో నూతనంగా పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని పార్టీ పదవులు పొందిన నాయకులు గుడాల గోపిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గోపి వారందరికీ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరిపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించారన్నారు. బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని గోపి కోరారు. గోపిని కలసిన వారిలో రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత, పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్, వినుకొండ రవి, మానుకొండ శ్రీను, కుక్కల బాల చంద్రన్, పోలుకొండ వెంకటేశ్వరావు, గుడాల సురేష్, జోగాడ ఉమామహేశ్వరరావు, జోగి వెంకటేశ్వ రావు, పీటర్సన్, చిన్ని, బొడ్డు బాబీ, రవి, బండి రమేష్, గేదెల నరసింహారావు, కెల్ల పెద్దిరాజు, సిర్రా నాగ రాజు, కోట రత్నరాజు, గుండుబోయిన నాగేశ్వర రావు, ప్రసాద్, కేతా వెంకటేశ్వరావు, దుర్గారావు, వీరా మల్లికార్జున, పాలపర్తి సందీప్, పోలుకొండ వెంకట్ తదితరులు ఉన్నారు.

పట్టణ అధ్యక్షుడిగా కోరాడ ప్రమాణ స్వీకారం

యలమంచిలి: వైఎస్సార్ సీపీ పాలకొల్లు పట్టణ అధ్యక్షుడిగా కోరాడ శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సమక్షంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను, నాయకులను సమన్వయపరుస్తూ పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. నూతన అధ్యక్షుడికి గోపి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వినుకొండ రవికుమార్, ఉచ్చుల స్టాలిన్, జోగాడ ఉమామహేశ్వరరావు, కుక్కల బాలచంద్రన్, పాలపర్తి సందీప్ తదితరులు ఉన్నారు.

కులగణన నిర్ణయం అభినందనీయం



ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీసీ సంక్షేమసంఘం నాయకులు

నరసాపురం: జనాభా లెక్కలతో పాటుగా కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాస్ అన్నారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభా గణనతో పాటుగా సమగ్ర కుల గణన చేపట్టాలని ఎన్నో ఏళ్లుగా బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని చెప్పారు. బీసీలకు రాజకీయంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీల కోసం బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, ఓబీసీ క్రీమీలేయర్ తీసేయాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు సందక రామకృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వాక వరలక్ష్మి, మోకా శంకర్, జిల్లా కార్యదర్శి దొంగ మురళి, కొల్లాటి సాంబ, అద్దంకి భాస్కర్ పాల్గొన్నారు.

రహస్యంగా లేసు పార్కు ఎన్నిక

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం



అలంకృతి లేస్ పార్కు

నరసాపురం రూరల్: మండలంలోని రుస్తుంబాద గ్రామంలోని అలంకృతి లేసు పార్క్ పాలకవర్గ ఎన్నిక రహస్యంగా ముగిసింది. ఈ విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత పాలకవర్గ పదవీకాలం పూర్తయ్యి చాలాకాలమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి త్వరలోనే లేసు పార్కు పాలకవర్గ ఎన్నికలు అంటూ ఊరిస్తూ వచ్చారు. అయితే కూటమి పార్టీలలోని ఆశావహులు ఎక్కువ మంది లేసుపార్కు పాలక వర్గంలో చోటు దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. వీరికి సర్ది చెప్పేందుకు నాయకులు నానా తంటాలు పడ్డారని ప్రచారం ఉంది. అయితే నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగితే తమకు అనుకూలురైన వారికి పదవులు దక్కడం కష్టమని భావించిన అధికార పార్టీ నాయకులు ఈ ఎన్నికల ప్రక్రియను తూతూ మంత్రంగా గత నెలలో మమ అనిపించినట్లు సమాచారం. ఈ పదవులను టీడీపీ, జనసేన పార్టీలు పంచుకోగా బీజేపీకి మొండిచేయి చూపినట్లు తెలిసింది.

పదవులు పొందిన నేతలు వీరే

లేసు పార్కు అధ్యక్షురాలిగా నరసాపురం మండలం కొప్పర్రు గ్రామానికి చెందిన టీడీపీ నాయకురాలు నేదునూరి సావిత్రి, కార్యదర్శిగా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు అడ్డాల కమలకుమారి, కోశాధికారిగా పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు నడపన నాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన దూనపూడి పద్మావతి, సంయుక్త కార్యదర్శిగా పాలకొల్లు మండలం లంకలకోడేరు కు చెందిన గుణ్ణం లక్ష్మి లతో పాటు డైరెక్టర్లుగా వీరవాసరం మండలం తోలేరు కు చెందిన గురుజు అమ్మాజీ, యలమంచిలి మండలం దొడ్డిపట్ల కు చెందిన యర్రంశెట్టి రాజ్యలక్ష్మి, నరసాపురం మండలం పసలదీవి గ్రామానికి చెందిన రంగిశెట్టి బేబీ, పోడూరు మండలం పండితవిల్లూరు గ్రామానికి చెందిన కోడేటి లక్ష్మీ కనకదుర్గ తదితరులు ఎన్నికైనట్లు తెలిసింది. ఈ పాలకవర్గ ఎన్నిక విషయమై లేసు పార్క్ మేనేజర్ కుసుమ కుమారిని వివరణ కోరగా ఏప్రిల్16 తేదీన ఎన్నిక పూర్తయ్యిందని, కొత్త పాలకవర్గం రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

అధ్యాపకుడికి డాక్టరేట్



అధ్యాపకుడిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

నరసాపురం రూరల్: మండలంలోని సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు జీవీఎల్ఎన్ మూర్తి డాక్టరేట్ పట్టా పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన చేసిన పరిశోధనకుగానూ ఒడిశాలోని గైట్ యూనివర్సిటీ నుంచి ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర విద్యాసంస్థల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి తదితరులు ఆయన్ని అభినందించినట్లు తెలిపారు.

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

నరసాపురం: కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాసరావు సూచించారు. గురువారం మేడే సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీలో భవన నిర్మాణ కార్మికులకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులకు భంగం కలిగితే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని చెప్పారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ సీఐ బి.యాదగిరి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగొండి బాలాజీ, భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

యలమంచిలి: 2025–26 సంవత్సరానికి ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక రూపొందించేందుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గురువారం పాలకొల్లు మండలంలోని దిగమర్రులో గ్రామంలో గ్రామస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలు, పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అనంతరం డివిజన్ ఇన్‌చార్జి అప్పారావు మాట్లాడుతూ నవధాన్యాల సాగు ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో గత మూడేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గుడాల కుబేరుడు దంపతులను సన్మానించారు.